క్లుప్తంగా

6న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం

నాగులుప్పలపాడు: నాగులుప్పలపాడు గ్రామంలో ఈ నెల 6వ తేదీ ఉదయం 8.20 గంటలకు సాయిబాబా గుడి సమీపంలో వెంకటేశ్వరస్వామి శంఖు చక్ర నామ చరణాల ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు స్వామి అన్నదానం నిర్వహిస్తామన్నారు.

కార్మికులకు వేతనాలతో కూడిన సెలవులు

ఒంగోలు వన్‌టౌన్: ఈ సంవత్సరానికి కార్మికులకు వేతనాలతో కూడిన సెలవులను నిర్ణయిస్తూ కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ గుంటూరు ఎస్. శ్రీనివాసకుమార్ మంగళవారం ప్రకటించారు. యజమానులు, వర్తక సంఘాలు, కార్మిక నాయకులతో సమావేశం నిర్వహించారు. జాతీయ పండుగలైన గణతంత్ర దినోత్సవం, జనవరి 26, కార్మికుల దినోత్సవం మే 1, స్వాతంత్య్ర దినోత్సవం ఆగస్టు 15, గాంధీ జయంతి అక్టోబర్ 2, ఆంధ్ర రాష్ట్ర అవతరణ నవంబర్ 1న దుకాణాలకు మాత్రమే అమలు జరపడం జరుగుతుందన్నారు. పండగ దినాలైన కనుమ జనవరి 15, రంజాన్ మార్చి 31, వినాయకచవితి ఆగస్టు 27, క్రిస్మస్ డిసెంబర్ 25న అమలు చేస్తారన్నారు. సంయుక్త కమిషనర్ మాట్లాడుతూ యజమానులు విధిగా తమ దుకాణాల రిజిస్ట్రేషన్, రెన్యువల్స్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉపకార్మిక శాఖ కమిషనర్ ఏ. గాయత్రీదేవి మాట్లాడుతూ యజమానులు తమ కార్మికులందరినీ ఇ-శ్రమ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. కార్మిక సంఘాల నాయకులు, భవన నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ నుంచి గుర్తింపు పొందాలన్నారు. తద్వారా భవన నిర్మాణ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలకు.. లబ్ధిదారులకు నమోదు చేసుకోవాలన్నారు.

దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న దివ్యాంగుల సంఘం నాయకులు

చీమకుర్తి: అర్హులైన దివ్యాంగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని దివ్యాంగుల సంఘ అధ్యక్షుడు షేక్ రఫీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుల సంఘం నాయకులు మంగళవారం చీమకుర్తిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేక రేషన్‌కార్డులు ఇవ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో నూరుశాతం రాయితీలు కల్పించాలని, ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వెంకట్రావు, జయమ్మ, రవిప్రసాద్ పాల్గొన్నారు.

ఊరూరా మద్యం

- గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం
- మద్యం దుకాణాలకు అనుబంధంగా బెల్టుషాపులు ఏర్పాటు
- క్వార్టర్‌కు రూ.50 అదనంగా విక్రయం
- తాజాగా మొబైల్ బెల్టుషాపులు ఏర్పాటు
- ఎక్కడికైనా మద్యం తీసుకువచ్చేలా ప్రణాళికలు



ఇనమనమెళ్లూరులో ఆర్‌బీకే పక్కన మద్యం విక్రయాలకు ఏర్పాటు చేసిన బంకు

మద్దిపాడు: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది. మద్యం దుకాణాలకు అనుసంధానంగా ప్రతి గ్రామంలో మూడు నుంచి నాలుగు బెల్టుషాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 24 గంటలూ గ్రామాల్లో మద్యం దొరుకుతుంటే మద్యం అమ్మకాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. తాజాగా మద్యాన్ని ద్విచక్రవాహనాల్లో డోర్ డెలివరీ ఏర్పాట్లు సైతం బెల్టుషాపుల నిర్వాహకులు చేస్తున్నారు.

పట్టించుకునేదెవరు..

మద్దిపాడు మండలంలో మూడు ప్రభుత్వ లైసెన్సుడ్ దుకాణాలు ఉన్నాయి. కొరిశపాడు మండలానికి మంజూరైన మద్యం దుకాణాన్ని గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈక్రమంలో మండలానికి వచ్చిన మూడు మద్యం దుకాణాల్లో ఒకటి గ్రోత్ సెంటర్‌లో, కొష్టాల సమీపంలో ఒకటి, వెల్లంపల్లి వద్ద మరొక షాపు ఏర్పాటు చేశారు. కానీ మండలంలోని ఏ గ్రామంలో అయినా ఉదయం 6 గంటల నుంచే మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. క్వార్టర్‌కు రూ.30 నుంచి రూ.50 వరకు అదనంగా బెల్టుషాపుల్లో విక్రయాలు చేస్తున్నారు.

బెల్టు దుకాణాల్లోనూ సౌకర్యాలు

మండలంలోని మూడు దుకాణాలకు అనుబంధంగా ఏర్పాటు చేసిన బెల్టు దుకాణాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా మందుబాబులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు. దీంతో గ్రామాల్లో మందుబాబుల ఆగడాలకు అడ్డే లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వంలోని ద్వితీయశ్రేణి నాయకులు ఈ బెల్టు షాపుల వ్యవహారాలను దగ్గరుంచి నడిపిస్తున్నారు. బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రగల్భాలు పలకడమేనీ గానీ గ్రామాల్లో బెల్టుషాపులతో పాటు వాటికి అనుసంధానంగా సిట్టింగ్‌లు సైతం ఏర్పాటుచేసి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తున్నారంటే ఏ మేర బరితెగించారో అర్థం చేసుకోవచ్చు. మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌కు అత్యంత సమీపంలోనే నిత్యం మందుబాబులు మద్యం తాగి అల్లరి చేస్తున్నా వారిని కట్టడి చేసే వారే కరువయ్యారు. ఇక సెలవు రోజుల్లో మండల పరిషత్ కార్యాలయం కళాకేంద్రం, వ్యవసాయ శాఖ కార్యాలయం, విద్యా శాఖ కార్యాలయాలు మందుబాబులకు అడ్డాగా మారిపోయాయి.



ఎక్కడికైనా డెలివరీ..

మద్యం బెల్టుషాపులు నిర్వహిస్తున్న కొంత మంది మరీ బరితెగించారు. మద్యాన్ని ఎక్కడికైనా డెలివరీ చేస్తామని ప్రకటిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులెవ్వరూ వాటిని నియంత్రించలేకపోతున్నారు. ముఖ్యంగా టీడీపీ నేతలే వీటిని నిర్వహిస్తుండటంతో పోలీసులు మిన్నకుండిపోయారన్న విమర్శ ఉంది. దీంతో గ్రామాల్లో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో రోజు రోజుకు పెరుగుతున్న మందుబాబుల ఆగడాలపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతుండటంతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణంకరువైందని మండిపడుతున్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి



కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్

కొత్తపట్నం: పేద కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటే వారు ఆర్థికంగా ఎదుగుతారని లీడ్ బ్యాంక్ మేనేజర్ రమేష్ అన్నారు. కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీ వెంకటరంగం శెట్టి కల్యాణ మండపంలో డ్వాక్రా గ్రూపు సభ్యులతో మంగళవారం జన సురక్ష శాచ్యురేషన్ కార్యక్రమం నిర్వహించారు. రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన గురించి వివరించారు. ఈ పథకాలకు ప్రీమియం చెల్లిస్తే మీకు మధ్యలో రిస్క్ జరిగితే మీ కుటుంబం బజారున పడకుండా కొంతైనా ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు. మనకు ప్రమాదాలు చెప్పి రావని అనుకోకుండా ప్రీమియం చెల్లించాలన్నారు. మత్స్యశాఖ జిల్లా అధికారి ఆవుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపట్నంలో మత్స్యకారులకు కేసీసీ రుణాలు ఇచ్చామని తెలిపారు. మత్స్యసంపద, మత్స్యరక్షణ వంటి పథకాల ద్వారా రుణాలు తీసుకుంటూ తిరిగి చెల్లించాలని ఆదేశించారు. డివిజన్ మేనేజర్ రమేష్ రామస్వామి మాట్లాడుతూ కెనరా బ్యాంక్ అందిస్తున్న పథకాలైన కెనరా ఏంజెల్, ఎస్పైర్ గురించి వివరించారు. కొత్తపట్నం కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ విక్రమ్ మాట్లాడుతూ పథకాలు అప్‌లోడ్ చేయటానికి బ్యాంక్ సిబ్బంది సిద్ధంగా ఉందన్నారు. అసిస్టెంట్ మేనేజర్ ఆదిత్య, ప్రశాంత్, కెనరా బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



గాయపడిన గొర్రె పిల్లలకు వైద్యం చేస్తున్న పశువైద్యాధికారి ప్రతాపరెడ్డి

సంతనూతలపాడు: మండలంలోని చిలకపాడులో 20 గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేసి 14 గొర్రె పిల్లలను కొరికి చంపాయి. మిగిలిన వాటికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రజాసంఘాల నాయకులు మంగళవారం పరామర్శించారు. చనిపోయిన ఒక్కొక్క గొర్రె పిల్లకు రూ.6 వేల నష్టపరిహారం అందించాలని కోరారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, గాయాలైన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు అన్నవరపు శేషారావు తదితరులు పాల్గొన్నారు.

- వీధి కుక్కలు దాడిలో గాయపడిన గొర్రె పిల్లలకు మంగళవారం సంతనూతలపాడు పశువైద్యాధికారి బి.ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో చికిత్స చేశారు. అనంతరం గొర్రెల పోషకులైన పాలపర్తి రాంబాబుకు పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో మందులను పంపిణీ చేశారు. చిలకపాడులోని రాంబాబు గొర్రె పిల్లల దొడ్డిని పశువైద్యాధికారి ప్రతాపరెడ్డి పరిశీలించి గొర్రెల పోషకులకు తగుసూచనలు చేశారు. గొర్రెల సంరక్షణపై డాక్టర్ ప్రతాప్ రెడ్డి గొర్రెల కాపరులకు అవగాహన కల్పించారు. గొర్రెల దొడ్డి చుట్టూ ప్రహరీ గోడ లేదా కంచెను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న గొర్రెలు పశువుల షెడ్డును సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ ప్రతాపరెడ్డి గొర్రెల పోషకులకు తెలియజేశారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి



వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఒంగోలు టౌన్: నగరంలోని మంగమూరు రోడ్డు బైపాస్ జంక్షన్ జాతీయ రహదారి వద్ద జటిలంగా తయారైన ట్రాఫిక్ సమస్యను వెంటనే పరిష్కరించాలని సీపీఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సీపీఎం బృందంతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరాచీ టీ స్టాల్ ఎదురుగా ఉన్న యూ టర్న్ వద్ద రెండు పెద్ద గుంతలు పడ్డాయిని, మఠం వైపు మలుపు తిరిగే సమయంలో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో రెండు డిగ్రీ కాలేజీలు ఉండటంతో విద్యార్థులు ఈ దారి నుంచి ఎక్కువగా ప్రయాణం చేస్తుంటారని, దీన్ని దృష్టిలో పెట్టుకుని తగిన జాగ్రత చర్యలు తీసుకోవాలని కోరారు. ఏదైన చిన్న ప్రమాదం జరిగినా పెద్దగా నష్టపోతారని, ముందస్తు చర్యలు తీసుకొని గుంతలను పూడ్చేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. నాయకులు సయ్యద్ హుసేన్, బీవీ రావు, దామా శ్రీనివాసులు, టి. సురేష్, దాసు గురవయ్య, షేక్ పీరు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



మద్దిపాడు పైపాలెం భవిత సెంటర్‌లో దివ్యాంగులతో ర్యాలీ

మద్దిపాడు: ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని మండలంలోని మద్దిపాడు పైపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులైన విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా దివ్యాంగులకు చిన్న చిన్న ఆటల పోటీలు నిర్వహించి వారితో ఉల్లాసం కలిగించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి ఎంఈఓలు ఎంవీఆర్ ఆంజనేయులు ఎం శ్రీనివాసరావుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు, కార్యక్రమంలో వారి వెంట ప్రధానోపాధ్యాయుడు శేషగిరి, ఉపాధ్యాయులు కోటిరెడ్డి నరశింహారావు ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు నాగలక్ష్మి, సుజాత, దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

7న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

నాగులుప్పలపాడు:

మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ నెల 7న మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎంపీడీఓ వై మహాలక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులంతా కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. అలాగే విద్యార్థులకు అపార్ ఐడీ లు జనరేట్ చేసే క్రమంలో ఎదురయ్యే ఆధార్ కార్డు లలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకొని, అన్ని పాఠశాలలో 100 శాతం అపార్ ఐడీలు పూర్తి చేసేలా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సమావేశంలో ఎంఈఓలు టి.రవి, ఈవీ రమణయ్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో కృత్రిమ కవాటం అమర్చిన వైద్యులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మణ్ రెడ్డి, కిమ్స్ వైద్యుల బృందం

ఒంగోలు టౌన్: స్థానిక కిమ్స్ ఆసుపత్రిలో గుండె సమస్యతో బాధపడుతున్న ఒక రోగికి కృత్రిమ కవాటాన్ని అమర్చి ప్రాణాలను కాపాడారు. మంగళవారం కిమ్స్ వైద్యశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్ట్ డా. లక్ష్మణ్ రెడ్డి ఆపరేషన్ వివరాలు వెల్లడించారు. ఈ నెల 20న కందుకూరుకు చెందిన 55 ఏళ్ల రాజన్న ఆయాసం, గుండె దడతో బాధ పడుతూ వచ్చాడు. ఆయనకు వెంటనే ఈకో, సిటి ఆర్టోగ్రామ్, కరోనరి యాంజియాగ్రామ్ పరీక్షలను నిర్వహించారు. గుండెకు సంబంధించి అయోర్టిక్ రీ గర్జిటేషన్, బైకస్ పిడ్ అయోర్టి అయోర్టిక్ వాల్వ్‌తో పాటుగా అసెండింగ్ అయోర్టి అన్యూరిజం అనే వ్యాధితో బాధ పడుతున్నట్లు నిర్ధారించారు. ఈ వ్యాధి వేయి మందిలో ఒకరికి వచ్చే అరుదైనదని, చికిత్స సమయంలో ప్రాణాపాయ పరిస్థితులు సంభవించవచ్చని తెలిపారు. దీంతో వెంటనే అయోర్థిక్ రూట్, గుండెకి రక్తం సరఫరా చేసే రక్త నాళం, గుండె నుంచి బయటకు వచ్చే ప్రధాన రక్త నాళం ఆపరేషన్ చేశారు. శస్త్ర చికిత్స ద్వారా కృత్రిమ కవాటాలను మర్చారు. రోగి త్వరగా కొలుకొని 5వ రోజున డిశ్చార్జి అయ్యారు. విజయవంతంగా ఆపరేషన్ చేసి రోగి ప్రాణాలను కాపాడిన డాక్టర్లు లక్ష్మణ్ రెడ్డి, రామకృష్ణ బృందాన్ని కిమ్స్ మెడికల్ సూపరెండెంట్ డా. శ్రీహరి రెడ్డి, ఈడి టి. గిరి నాయుడు అభినందించారు.

మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

సంతనూతలపాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ఎండ్లూరు డొంక వద్ద ఉన్న మహిళా ప్రాంగణంలో మహిళలకు 3 నెలల పాటు ఉచితంగా టైలరింగ్ – హ్యాండ్ ఎంబ్రాయిడరీ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రవితేజ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వారం రోజుల్లో శిక్షణ తరగతులు ప్రారంభిస్తామన్నారు. 15 నుంచి 45 ఏళ్ల లోపు వయసున్న మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9963005209 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
ITL DI 74042 TRACTOR
2022 MODEL AP39 NH 9937
CELL : 91335 33003
37-1-4, 2nd Floor, Vara Prasad Complex, Beside East KB Restaurent, Trunk Road, ONGOLE.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
ASHOK LEYLAND BADA DOST 14 LS
BS6 2023 MODEL AP39 VB 1424
Engine No : JPH034073P
Chassis No : MB1AB42E5PRJK1619
Cell: 73373 51808
D.No: 37-1-4(1), 2nd Floor, Vara Prasad Complex, Trunk Road, ONGOLE.

ప్రకటన

నా క్లయింట్ కొమ్మూరి జయరామ్ తండ్రి లక్ష్మయ్య (లేటు) నివాసం ఒంగోలు, కొమ్మూరి లక్ష్మి W/o జయరామ్ మరియు లక్ష్మి కన్‌స్ట్రక్షన్స్, ఒంగోలు అనువారలకు సంబంధించిన కెనరా బ్యాంక్ మంగమూరురోడ్ ఒంగోలు A/C No. లు 5212201000090, 5212101003982 మరియు 5212101004467, SBI మంగమూరు రోడ్, ఒంగోలు A/C No. 40423672328 పై బ్యాంకులకు సంబంధించిన మా క్లయింట్లు సంతకములు చేసిన చెక్‌బుక్స్ తేది : 18-11-2024న ఉదయం11గంటలు సమయంలో మంగమూరురోడ్, మర్రిచెట్టు వద్దగల నా క్లయింటు యొక్క అపార్టుమెంట్‌కు పోవు దారిలో పోయినవి. ఎంత వెతికినను దొరకలేదు. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు అందజేయవలసినది.

Macheraju Srinivasa Rao
Advocate, 8-4-10 Kothapeta
Ongole. Cell : 94410 78832

బహిరంగ ప్రకటన

... వాయల రామసుబ్బయ్య గారి కుమారుడు వాయల తిరుపతిస్వామి ... నా క్లయింటు తేది.28.11.2024 న ఉదయం సుమారు 11 గంటల సమయంలో ప్రకాశం జిల్లా, చీమకుర్తి ... తేది.01.10.1981న ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దస్తావేజు నెం. 4486/1981 ... ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనను దొరికిన ...

ఒంగోలు
తేది:03.12.2024

ఇట్లు
... అడ్వకేట్, ఒంగోలు.

దళిత క్రైస్తవులను ఎస్సీలుగానే గుర్తించాలి

- సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలి



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న జనం పార్టీ నాయకులు

ఒంగోలు వన్‌టౌన్: దళిత క్రైస్తవులను ఎస్సీలుగానే గుర్తించాలని జనపార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు కోలాస్ హోటల్ సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి రవిశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 14 నుంచి 25 వరకూ ఎస్సీలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం గురించి ఉందన్నారు. ఎస్సీలు మతం మారితే.. కులం మారదని, అంటరానితనం పోదన్నారు. ఎస్సీలు చర్చికి వెళితే రిజర్వేషన్లు రద్దు చేయాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలన చేసి, ఎస్సీలను దళిత క్రైస్తవులుగానే గుర్తిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యోహాను, జయకుమార్, శ్రీను, ఏసుదాసు, శాంబాబు, ఇమ్మానుయేలు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కూలింగ్ వాటర్ క్యాన్లు బహూకరణ



వాటర్ క్యాన్లు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చీమకుర్తి రూరల్: మండలంలోని దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు కూలింగ్ వాటర్ క్యాన్లు బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.భాస్కరశాస్త్రి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు దాసరి మురళి గోపి, మహేంద్రా, అశోక్ బ్రహ్మయ్య నాగశివ అంజలి, మౌనిక, చాందిని తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీ పార్లర్ కోర్సులో శిక్షణ

ఒంగోలు వన్‌టౌన్: రూడ్‌సెట్ ఆధ్వర్యంలో డిసెంబర్ 9వ తేది నుంచి 30 రోజుల పాటూ మహిళలకు బ్యూటీ పార్లర్ కోర్సులో ఉచిత శిక్షణను అందిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణకు గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు అర్హులని, 18 నుండి, 45 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలన్నారు.ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఉండాలన్నారు. ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కల్పిస్తామని..వివరాలకు 83099 15577 అనే నెంబరు పై సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



విద్యార్థులకు కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాల్మిక్ అధికారులు

కురిచేడు: జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆదేశాల మేరకు మండలంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం కంటి పరీక్షలు చేశారు. ఆప్తాల్మిక్ అధికారులు బీజేఎస్ హెరాల్డ్, ఏ.గురుస్వామిలు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. మండలంలోని పడమరవీరాయపాలెం, వెంగాయపాలెం, పొట్లపాడు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం నేత్రవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కలిగించారు. ఆయా పాఠశాలల ప్రధ్యానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీహెచ్ఓ సౌభాగ్యమ్మ, ఏఎన్ఎం బాలమరియమ్మ, ఆశా కార్యకర్త నాగేంద్రం, అవినాష్ పాల్గొన్నారు.

అంకమ్మ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడు

ఆరోగ్య శ్రీ మాజీ రాష్ట్ర స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్ బాబు



సమావేశంలో మాట్లాడుతున్న యాదాల అశోక్ బాబు

ఒంగోలు టౌన్: బాపట్ల జిల్లా చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అబద్ధాలు చెబుతున్నాడని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తన వద్ద డబ్బులు తీసుకున్నమాట వాస్తవమని ఆరోగ్య శ్రీ మాజీ రాష్ట్ర ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం మంగమూరు రోడ్డు లోని ఆయన ఆసుపత్రిలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయనతో కలిసి ఇసుక వ్యాపారం చేసినట్లు ప్రచారం చేస్తున్నాడని, ఒక డాక్టర్‌గా అవసరమైతే మరొక హాస్పిటల్ పెట్టుకున్నాను కానీ అంకమ్మరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసే అవసరం తనకు లేదన్నారు. డబ్బుల కోసం అంకమ్మ రెడ్డి ఇంటికి వెళితే బండబూతులు తిడుతున్నారని, దాంతో డయల్ 100కు ఫోన్ చేశానని తెలిపారు. తాలుకా పోలీసులు ఫోన్ చేసి రమ్మని చెప్పడంతో పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశానని చెప్పారు. అంకమ్మ రెడ్డి తీసుకున్న డబ్బుల తాలుకూ పూర్తి ఆధారాలను పోలీసులకు అందజేసినట్లు తెలిపారు. తాను బాలినేని ప్రణీత్ రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని ఖండించారు.

అంకమ్మ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు: తాలుకా సీఐ అజయ్ కుమార్

తన వద్ద డబ్బులు తీసుకొని అడిగేందుకు వెళితే కులం పేరుతో దూషించినట్లు ఆరోగ్య శ్రీ మాజీ రాష్ట్ర స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్ బాబు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాపట్ల జిల్లా చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డిపై చీటింగ్ కేసుతో పాటు అట్రాసిటీ కేసు నమోదైంది.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఒంగోలు డివిజన్
9010224456 90103 57744
90102 02762
చీమకుర్తి 84639 03727
Office mail : sakshiongads@gmail.com